



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 19 జూన్ 2025 - పేజీలు 8


# అమరావతికి కొత్త రైలుమార్గం.!





- రూ.2 వేల కోట్ల ఆ ప్రాజెక్టు గ్రీన్ సిగ్నల్
- ఈ కొత్త మార్గం ద్వారా రైల్వేలపై తగ్గనున్న ఒత్తిడి
- శర వేగంగా పావులు కదుపుతున్న ప్రభుత్వం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నాటినుండి రాజధాని అమరావతి అభివృద్ధికి శరవేగంగా పావులు కదుపుతున్నారు. అటు దేశంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఏపీలో రాజధాని అమరావతిని అభివృద్ధి చేయడానికి తమ వంతుగా సహాయ సహకారాలను అందిస్తోంది. గతంలో వైసీపీ ప్రభుత్వం రాజధాని అమరావతిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన నేపథ్యంలో ప్రస్తుతం రాజధాని అమరావతికి పునర్వైభవాన్ని తీసుకురావడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తోంది.

**రాజధాని అమరావతికి కనెక్టివిటీని పెంచటానికి కొత్త రైల్వే లైన్**

ఎన్డీఏ సర్కార్ ఈ ప్రయత్నంలో భాగంగా రైల్వే కనెక్టివిటీని పెంచడానికి కీలక అడుగులు వేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన అమరావతికి రైల్వే కనెక్టివిటీని పెంచడానికి నిర్ణయించిన క్రమంలో దక్షిణ మధ్య రైల్వే గుంటూరు పరిసర ప్రాంతాలలో ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి పేరేచర్ల మంగళగిరి మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి భారీగా ప్రణాళికలు మిగతా 3వ పేజీలో





## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

- మాజీ ముఖ్యమంత్రి: వైయస్ జగన్మోహన్ రెడ్డి
- చంద్రబాబు.. కమ్మవారు మా పార్టీలో ఉంటే మీకు ఏమైనా అభ్యంతరమా ?
- ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే వెంటాడి వేధిస్తున్నారు
- జనసాంద్రంగా మారిన సత్తెనపల్లి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అనేది పక్కకు పోయి రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతున్నది అనే దానికి నిదర్శనం నిదర్శనం నా పక్కనే ఉన్న వెంకటేశ్వర్లు అని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. బుధవారం రెంటపాళ్ళ గ్రామంలో కొర్లకుంట శివనాగుమల్లేశ్వరరావు మిగతా 3వ పేజీలో



## జగన్ పర్యటనలో రెచ్చిపోయిన వైకాపా కార్యకర్తలు

- పోలీసు ఆదేశాలు బేఖాతరు
- కొర్రపాడు వద్ద పోలీసులతో వైకాపా శ్రేణుల ఘర్షణ

**నేటి దినపత్రిక సూర్య , పల్నాడు జిల్లా బ్యూరో**

మాజీ సీఎం జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన వేళ వైకాపా కార్యకర్తలు రెచ్చిపోయారు. అనుచిత వ్యాఖ్యలతో కూడిన పోస్టర్లను ప్రదర్శించారు. అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘిస్తూ పర్యటన కొనసాగింది. రెంటపాళ్లలో గతేడాది వైకాపా ఉపసర్పంచి నాగమల్లేశ్వరరావు బెట్టింగ్‌ల్లో అప్పులపాలై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని విగ్రహావిష్కరణకు జగన్ విచ్చేశారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 11 గంటలకే రెంటపాళ్ల మిగతా 2వ పేజీలో

## మానసిక ప్రశాంతతకు యోగా దోహదం



- నాగార్జున యూనివర్సిటీలో యోగా కార్యక్రమం
- పాల్గొన్న పలువురు అధికారులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

యోగాను దినచర్యలో భాగంగా చేసుకొంటే శారీరక, మానసిక , ఆరోగ్య పరమైన జీవన శైలి సాధ్యమౌతుందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో యోగాంధ్ర 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కొత్త మధుమూర్తి , కృష్ణా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య రాంజీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య గంగాధరం , జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ తో కలసి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి




ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025 వేడుకలను జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యములో ఏర్పాటు చేయటమైనదన్నారు. ఇంటర్ నేషనల్ యోగాడేను పురస్కరించుకొని గత నెల రోజులుగా జిల్లాలో అనేక కార్యక్రమాలు మిగతా 3వ పేజీలో

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

విగ్రహ ఆవిష్కరణ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వరావు కొడుకు నాగమల్లేశ్వరరావు ఈ గ్రామానికి ఉపసర్పంచ్ ఈరోజు ఎలాంటి దారుణమైన పరిస్థితి ఉందో అనటానికి నిదర్శనం ఈరోజు నా ఈ కార్యక్రమం. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లనే గ్రామం కొర్లకుంట వెంకటేశ్వర్లు ఈ గ్రామంలో మా పార్టీకి సంబంధించిన నాయకుడు తన కొడుకు నాగమల్లేశ్వరరావు ఈ గ్రామానికి ఉపసర్పంచ్ పోలింగ్ మొత్తం మొదటి రోజు నుండి రెడ్ బుక్ రాజ్యాంగం వల్ల తెలుగుదేశం పార్టీ ఏ రకంగా ప్రవర్తించిందని దానికి నిదర్శనం ఈరోజు ఈ గ్రామంలో కనిపిస్తుంది. ఈరోజు ఇదే గ్రామంలో పోలింగ్ సమయంలో పోలింగ్ ముందు వారికి అనుకూలమైన అధికారులందరినీ పోస్టింగ్లు పుచ్చుకున్నారు. ఇక్కడ పోలింగ్ సమయంలో ఐజి ఎస్సి, సిఐ, అందరు కూడా తెలుగుదేశం పార్టీ గెలిపించడం కోసం ఏమి చేశారో ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు. 2024 జూన్ 4వ తారీఖున కౌంటింగ్ రోజున అల్లర్లు చేస్తాడని చెప్పి తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేసి వాళ్ళ తప్పుడు ఆరోపణలు కోసం పోలీసులు నాగమల్లేశ్వరరావు స్టేషన్ వెళ్లారు కౌంటింగ్ రోజునే నాగమల్లేశ్వరరావు స్టేషన్లో ఉంచారు. ఫలితాలు టిడిపికి అనుకూలంగా వచ్చిన మరుక్షణమే టిడిపి అనుకూల ఫలితాలు రావడం మొదలయ్యాక ఈ గ్రామంలో నాగమల్లేశ్వరరావు వెంకటేశ్వర్లు ఇంటిపై తెలుగుదేశం జనసేన కార్యకర్తలు వాళ్లు విసిరారు. నాగమల్లే సబ్టేషన్లో నుంచి నాగమల్లేశ్వరరావు ఊళ్లోకి వెళ్ళటానికి లేదు, ఉరి విడిచిపెట్టి పోవాలని లేకపోతే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని సాక్షాత్తు సిఐ రాజేష్ చెప్పాడు. రౌడీ షీట్ ఓపెన్ చేయడానికి కాదు కాల్స్ చంపుతానని సాక్షాత్త సీఐ బెదిరించాడు. జూన్ 4 కౌంటింగ్ మొదలైతే జూన్ 5 రాత్రి వరకు నాగమల్లేశ్వరరావు స్టేషన్ లోనే ఉంచుకున్నారు. అవమానించారు, బెదిరించారు, ఆయన మీద చేయకూడని నేరాలు అన్నీ కూడా చేశారు. ఐదో తారీకు రాత్రి అతని విడిచిపెట్టారు. గుంటూరులో ఉన్న తన సోదరులు ఇంటికి వెళ్ళాడు. పోలీసుల తీరు తీరు అవమానించిన తీరు ఉన్న తన సోదరులను ఇంటికి వెళ్లి అక్కడ నుంచి వాళ్ళ నాన్నకు ఫోన్ చేశాడు. పోలీసులు ఏ రకంగా అవమానించారు. పోలీసులు ఏ రకంగా బెదిరించారు. పోలీసులు ఏరకంగా కొట్టారు. ఇటువంటి విషయాలు అన్నీ కూడా వాళ్ళ నాన్నకి చివరిసారిగా ఫోన్లో చెప్పి ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే తన కొడుకును కాపాడుకునేందుకు కాపాడుకునేది వెంకటేశ్వర్లు గుంటూరుకు వెళ్ళి అక్కడ హాస్పిటల్ లో చేర్పించాడు హాస్పిటల్లో ట్రీట్మెంట్ జరుగుతా ఉండగా నాగమల్లేశ్వర ప్రాణాలు విడిచాడు తొమ్మిదో తారీఖు. నాగమల్లేశ్వరరావుకు ఒక కూతురు ఆ కూతురు చిన్న పాప ఇప్పుడు ఆ భార్యకు ఆ కూతురుకు ఏమి సమాధానం చెప్తారు. చంద్రబాబు నాయుడుని అడుగుతున్న మీ పాలనలో మీ పార్టీకి అనుకూలంగా లేరు అన్న ఒకే ఒక కారణంతో కుల ప్రస్తావన తీసుకొచ్చి అవమానించి బెదిరించి తిట్టి కొట్టి ఒక మనిషి చావుకి కారణమయ్యారు. ఏడాది అయిపోయింది. దీనికి బాధ్యులెవరు వీరి ఇంటిపై రాళ్లు శ్వారిని ఎంత మందిని అరెస్టు చేశారని అడుగుతున్నా, ఎంతమందిపై కేసులు పెట్టారని అడుగుతున్నా, ఎంతమందికి శిక్ష విధించాలని అడుగుతున్న ఆ సీఐపై ఎలాంటి యాక్షన్ తీసుకున్నారుని చంద్రబాబు నాయుడు ప్రశ్నిస్తున్నను. ఇక్కడ రెడ్ బుక్ రాజ్యాంగ నడుస్తా ఉంది ఈ రెడ్బుక్ రాజ్యాంగంలో చివరికి వెంకటేశ్వర్లు అన్న ప్రైవేటు కంప్లైంట్ ఇచ్చినా కూడా పట్టించుకునే పరిస్థితి లేదు. ఈ రెడ్బుక్ రాజ్యాంగంలో ఎక్కడా లేదు ఇదే సత్తనపల్లిలో నియోజకవర్గంలో ఈ మధ్యకాలంలో రాజుపాలెం మండలానికి పెద్ద నెమలిపురి



గ్రామానికి చెందిన కొత్త లక్ష్మీనారాయణ తప్పుడు ఆరోపణ చేసి స్టేషన్లకు తెలిసి సిఐలు ఎస్సైలు ఇద్దరూ కూడా తప్పుడు ఆరోపణలు చేసి స్టేషన్కు పిలిచి లక్ష్మీనారాయణ అతని మీద ఎలాంటి ఆధారాలు లేని వ్యక్తిని పరిస్థితుల్లో అతన్ని విడిచిపెట్టారు. మరల రెండు నెలల తర్వాత డిఎస్పి పిలిచారు. డిఎస్పి పేరు హనుమంతురావు ఒక కుల ఉన్మాది, నేను అడుగుతున్న ఇదే డిఎస్పి ని పోలీసు బట్టలు వేసుకుంటున్నారా న్యాయం జరగడం కోసం నిలబడి ఉన్నారా న్యాయం ధర్మం చంపేయడానికి మీరు ఉన్నారా అని అడుగుతున్నాను. రెండు నెలల తర్వాత ఈ డిఎస్పి లక్ష్మీనారాయణ పిలిచి వైయస్సార్సీపీలో ఎందుకున్నావ్ కమ్మ పుట్టక పుట్టి బెదిరించి అవమానపరిస్తే లక్ష్మీనారాయణ పురుగులు మందు తాగి సూసైడ్ వీడియో తీసి తన సావుకి ఎవరు కారణము ఎలాంటి పరిస్థితుల మధ్య తన చనిపోయే పరిస్థితి తీసుకొచ్చారు ఏ రకమైన కుల ఉన్మాదంతో పోలీస్ డిపార్ట్మెంట్లో కొంతమంది పనిచేస్తున్నారు. చంద్రబాబు లాంటి వ్యక్తులు నారా లోకేష్ లాంటి వ్యక్తులు వీడియో కూడా తీసి పురుగుల మందు తాగి తన ప్రాణాల కోసం కొట్టుమిట్టా. వెంకటేశ్వర్లు విషయంలో చేయలేని నాగమల్లేశ్వరరావు విషయంలో చేయలేని లక్ష్మీనారాయణ విషయంలో చేయలేని చంద్రబాబుని సూటిగా అడుగుతున్నను. కమ్మవారు మా పార్టీలో అంటే మీకు ఏమన్నా అభ్యంతరం అని అడుగుతున్నాను. కమ్మవారి పుట్టింది కేవలం చంద్రబాబు నాయుడు గారికి ఊడిగం చేయడానికి పుట్టారట ఆయనకు వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే వారిని చంద్రబాబు నాయుడు వెంటాడి వెంటాడి వేధించి వేదించి జైల్లో పెట్టడం దొంగ కేసులు దొంగ సాక్షాలు సృష్టించడం చివరికి వారు ప్రాణాలు తీసుకునేలా అవమానించటం కేవలం చంద్రబాబు నాయుడు గారికి మాత్రమే చెల్లింది ఏం పాపం చేశాడని నాగమల్లేశ్వరరావును చంపారు అని చంద్రబాబును నిలదీసి అడుగుతున్నాను. ఏం పాపం చేశారని లక్ష్మి నారాయణ ఆత్మహత్య చేసుకుని ఎలా ప్రేరేపించారు ఏం పాపం చేశారని వంశీని వల్లభనేని వంశీని కమ్మ సామజ వర్గానికి చెందిన ఎక్స్ ఎమ్మెల్యేని ఇన్ని రోజులపాటు జైల్లో పెట్టారు ఒక కేసులో బయలుదేస్తే బెయిల్ వచ్చేదాకా వదలకుండా ఉండి తేలు రాగానే మరో కేసు పెడతారు మళ్ళీ జైల్లో పెట్టే కార్యక్రమం చేపడతారు ఇప్పటికే రెండు నెలలు దాటిపోయింది నేటికీ కూడా వంశీ జైల్లోనే చంద్రబాబు శాడిజంతో మగ్గుతా ఉన్నాడు ఏం పాపం చేశాడు అని అడుగుతున్నా ఒకటైపోయిన తర్వాత మరొకటి అప్లికేషన్లు పెట్టుకుంటూ వస్తున్నారు ఏం పాపం చేశారని కొడాలి నాని మా పార్టీకి సంబంధించిన మరో కమ్మ నాయకుడు మా పార్టీకి సంబంధించిన ఎక్స్ మినిస్టర్ కూడా అతన్ని హరాస్ ఎందుకు చేస్తారు అని అడుగుతున్నా ఏం పాపం చేశారని ఎక్స్ ఎమ్మెల్యే పై తొమ్మిది కేసులు పెట్టారు కేసు తర్వాత కేసు పెట్టి చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ఏం పాపం చేశాడని తలసల రఘురాముని అతని మీద మూడు కేసులు పెట్టారు ఆయన్ని చిత్రహింసలకు లోన్ చేస్తున్నారు మా పార్టీకి చెందిన కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఎక్స్ ఎంపీ ఎంవీపీ సత్యనారాయణ ఏం పాపం చేశాడని ఎంవీబీ సత్యనారాయణ తన వ్యాపారాలు కూడా ఆంధ్ర రాష్ట్రంలో చేసే పరిస్థితి లేకుండా రాష్ట్రం నుంచి కూడా వెళ్ళగొట్టే బెదిరించి తప్పుడు సాక్షాలతో తప్పుడు కేసులు బనాయించి అడుగుతా ఉన్నాను ఏం పాపం చేశారని నంబూరు శంకరరావు మా పార్టీకి చెందిన ఎక్స్ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆయన మీద కూడా తప్పుడు కేసులు బనాయిస్తారని అడుగుతున్న ఏం పాపం చేశారని బ్రహ్మనాయుడు ఏం పాపం చేశారని చిత్రం లోన్ చేస్తూ తప్పుడు కేసులు పెట్టే కార్యక్రమం ఎందుకు చేస్తున్నారు అని అడుగుతున్నా తెనాలి ఎక్స్ ఎమ్మెల్యే శివ కూడా తప్పుడు కేసులతో రోజు వేధించే కార్యక్రమాలు చేపట్టారు. పోసాని కృష్ణ మురళిని నెలరోజులపాటు స్టేషన్ చుట్టూ తిప్పుతూ. ఏం పాపం చేశాడని ప్రముఖ శని నిర్మాత దగ్గుపాటి సురేష్ దగ్గుపాటి రామానాయుడు కొడుకు ఏం పాపం చేశాడని తనకు వైజాగ్లో క్యాన్సల్ చేశారని ఇదే చంద్రబాబు నాయుడు. ఏం పాపం చేశారని రాజకుమార్ను తన భార్య కృష్ణవేణి చంద్రబాబుకు వ్యతిరేకంగా జగన్కు అనుకూలంగా రెండు మాటలు రాస్తే వారి మీద 11 కేసులు పెట్టి నెల రోజులు పైగా జైల్లో పెట్టారు. కొట్టి దగ్గరుండి చొక్కాలు విడిపించారు ఇంటూరి రవికిరణ్ ని చంద్రబాబును వివేదించాడని ఏకంగా తొమ్మిది తప్పుడు కేసులు పెట్టారు నెలలు తరబడి స్టేషన్ల చుట్టూ తిప్పారు. కమ్మవారి అంటే కేవలం నీకు ఊడిగం చేయడానికి పుట్టారా ఈనాడు ఆంధ్రజ్యోతి టీవీ 5 మీరంతా ఒక దొంగల ముఠా మీరంతా రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. మీరు చూసుకోవటానికి చంద్రబాబు నాయుడు మీరు కలిసి చంద్రబాబును వ్యతిరేకిస్తే వారు కమ్మ సామాజిక వర్గంలో తప్పు పుట్టారు అన్నట్టుగా ఈనాడు ఆంధ్రజ్యోతి సోషల్ మీడియా . చంద్రబాబు నాయుడు గారికి చెప్తా ఉన్నాను చంద్రబాబుకు వత్తాసు పలుకుతున్న పోలీస్ డిపార్ట్మెంట్లో కొందరికి పోలీస్ అధికారులకు కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్న ఎల్లకాలం చంద్రబాబునాయుడు అధికారంలో ఉండరు. మరో మూడు నాలుగు సంవత్సరాలలో మా ప్రభుత్వం వస్తుంది ఆ ప్రభుత్వం వచ్చినాక ఒక్కొక్కడికి సినిమా చూపిస్తామని చెప్తున్నా అన్నకు చేసిన అన్యాయం అన్న లాంటోల్లకు చేసిన అన్యాయం రాష్ట్రంలో ప్రతి గ్రామంలో కనిపిస్తుంది అధికారులందరికీ అందరికీ చెప్తున్నా ఈ అన్యాయం లో మీరు భాగస్తులు కావద్దు. సీఐ రాజేష్ మీద ప్రైవేట్ కంప్లైంట్ పెట్టిన కోర్టు కేసు కట్టమని ఉత్తర్వులు ఇచ్చిన ఇప్పటికి కేసు కట్టలేదంట ఇంత దారుణంగా ప్రజాస్వామ్యాన్ని ఆహ్వానం చేస్తూ రాజ్యాంగాన్ని రెడ్బుక్ రాజ్యాంగా మారుస్తూ పరిపాలన చేస్తే ఈ ప్రభుత్వం అనేది నిలబడుతుందా అని అడుగుతున్నా. ఈరోజు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో రైతులు సంతోషంగా లేరు అక్క చెల్లెమ్మల సంతోషంగా లేరు చదువుకున్న పిల్లల సంతోషంగా లేరు చంద్రబాబు పాముల ప్రతి ఒక్కరు వెన్నుపూట్లకు లోనయ్యి మోసపోయారు ఆయన అబద్ధాలు మోసాలకు రెడ్ బుక్ రాజ్యాగంతో సాగుతుంది.

## అమరావతికి కొత్త రైలు మార్గం..!

(మొదటి పేజీ తరువాయి)

రూపొందిస్తోంది. అందులో భాగంగాత్వరలో డీపీఆర్ రైల్వే బోర్డుకు పేరేచర్ల మంగళగిరి మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి రూ.2 వేల కోట్లతో ప్రాజెక్టు చేపట్టనుంది. ప్రస్తుతం ఈ రూట్ కు సంబంధించి సర్వే తుది దశలో ఉంది. రూ 2 వేల కోట్ల తో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో త్వరలో డీపీఆర్ తయారుచేసి అధికారులు రైల్వే బోర్డు కు ఆమోదానికి పంపనున్నారు. ఈ కొత్త మార్గం ద్వారా రైళ్లపై ఉన్న ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉంది.

**పేరేచర్ల నుండి మంగళగిరి వరకు ప్రత్యేక రైలు మార్గం**

రాజధాని అమరావతికి కనెక్టివిటీని పెంచడంతోపాటు సరుకు రవాణా కోసం కూడా ప్రత్యేకమైన ఫ్రైట్ కారిడార్ ను కూడా ప్రతిపాదించడం జరిగింది. ఈ రైల్వే లైన్ సర్వే పనులు పూర్తయితే, రైల్వే బోర్డు ఈ పనులకు అనుమతి ఇస్తే పేరేచర్ల నుంచి పొన్నెకల్లు మీదుగా మంగళగిరి వరకు ప్రత్యేక రైలు మార్గం ఏర్పడుతుంది. నరసరావుపేట గుంతకల్లు మార్గం ద్వారా గుంటూరు వచ్చే సరుకు రైళ్లకు ఇది ప్రత్యామ్నాయ మార్గంగా ఉంటుంది.

**రాజధాని అమరావతికి బలమైన కనెక్టివిటీ**

అంతేకాకుండా విజయవాడ నుంచి వచ్చే రైలు మంగళగిరి మీదుగా పేరేచర్ల కు నేరుగా చేరుకునే అవకాశాలు ఉంటాయి. అంతేకాకుండా నల్లపాడు బీబీనగర్ మార్గం వద్ద ఆర్ఓఆర్ వంతెన నిర్మాణం కూడా ప్రతిపాదించబడుతుంది. ఈ మొత్తం ప్రణాళిక అమలయితే పేరేచర్ల గుంటూరు మంగళగిరి మధ్య ట్రాఫిక్ లోడ్ తగ్గుతుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

## మానసిక ప్రశాంతతకు యోగా దోహదం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారని, యోగాపై అవగాహన కల్పించడానికి నిర్వహించు కార్యక్రమాలలో మాస్టర్ ట్రైనర్లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. సచివాలయం స్థాయిలో కూడా ట్రైనర్లను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి వారి ద్వారా సచివాలయ పరిధిలోని వారిని రిజిస్ట్రేషన్ చేసి మూడు దశలలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇది ఒక్క రోజులో చేసి వెళ్ళే కార్యక్రమం కాదని ఒక అలవాటుగా చేసుకొని నిరంతరం అభ్యసించేలా చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ యోగా డే జూన్ 21వ తేదీన జిల్లాలో ఐదు వేల లొకేషన్లలో ఐదు వేల మందితో చేయబోతున్నామని, అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, దాని అనుబంధ కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఎనిమిది వేల మందితో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రధాన క్రీడా మైదానంలో కోఆర్డినేటర్ ఎ. రాధిక యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా ఉన్నత రాష్ట్ర విద్యామండలి ఛైర్మన్ కె.మధుమూర్తి మాట్లాడుతూ జూన్ 21న విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా డేలో గౌ. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ పాల్గొననున్నారన్నారు. వైస్ ఛాన్సలర్ గంగాధర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగాడేను పురస్కరించుకొని గుంటూరు జిల్లా యోగా డేను ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరుపు కోవడం కొరకు యూనివర్సిటీ అనుబంధ కళాశాలల యజమాన్యాలకు, విద్యార్థులకు, సిబ్బందికి ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారుకార్యక్రమం అనంతరం యోగా అభ్యాసకులు యోగా ప్రతిజ్ఞ, మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో యోగా నోడల్ అధికారి మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.విజయలక్ష్మి , ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ . మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. గణేశ్ కుమార్, యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, రిజిస్ట్రార్ జి.సింహాచలం, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ యోగాంధ్ర నిర్వాహకులు ఆచార్య.పి.పి.ఎస్.పాల్ కుమార్, వసతి గృహాల వార్డెన్లు మల్లికార్జున, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ ఆచార్య వీరయ్య, సురేశ్ కుమార్, సిద్దయ్య, రవి శంకర్ రెడ్డి, కో ఆర్డినేటర్లు, విభాగాధిపతులు, పరిశోధకులు యోగా అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I, **NADENDLA PADMA** (Old name) **W/o. NADENDLA SIVAPRASAD,** resident of D.No: 7-88-A china kondrupadu nadimpalem post, prathipadu mandal, Guntur district (A.P) PIN-522019. I have changed my name as **NADENDLA PADMAVATHI** (New name), **W/O. NADENDLA SIVAPRASAD.** Hereafter my name is known as **NADENDLA PADMAVATHI** (New name), **W/O. NADENDLA SIVAPRASAD.**

## ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి



**నూజెండ్ల, మేజర్ న్యూస్:**

భవిత కేంద్రాల సేవలను మరియు ప్రతి బుధవారం జరిగే ఫిజియోథెరపీ సేవలను ప్రత్యేక అవసరాల పిల్లల తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఓ ఎన్.రవిచంద్ర అన్నారు. మండలం లోని భవిత కేంద్రం నందు బుధవారం ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ భవిత కేంద్రాల సేవలతో పిల్లల ఆరోగ్యం మెరుగుదలతో పాటు మానసిక వికాసం పెంపొందుతుంది అన్నారు. ఏడిహెచ్ డి,ఆటిజం, మానసిక వైకల్యం, వినికిడి లోపం మరియు చలన వైకల్యం వంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు భవిత కేంద్రం సేవలను వినియోగించుకోవాలని కోరారు.క్యాంప్‌లో జడ్పీ హెచ్ఎస్ నూజెండ్ల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఫిజియోథెరపిస్ట్ స్వాతి, సహిత విద్య ఉపాధ్యాయులు రంగా రావు, యలమంద రావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యం

### - ఏవో ఆంజనేయులు నాయక్



**నూజెండ్ల మేజర్ న్యూస్:**

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తుందని దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏ.ఆంజనేయులు నాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని ఐనవోలు, ముక్కెళ్లపాడు రైతు సేవా కేంద్రాల వద్ద పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ రైతులు విత్తన ఎంపిక, కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలని మరియు విత్తన కొనుగోలు సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. అందులో విత్తన రకం గురించి వివరాలు నమోదు చేశారో లేదో సరి చూసుకోవాలన్నారు. మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో 50 శాతం రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాలు జీలుగా, జనుము, పిల్లిపేసర అందుబాటులో ఉన్నాయని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకమునకు సంబంధించి 10138 మంది లబ్ధిదారులు ఈకేవైసికి రాగా 9889 మందికి ఈకేవైసి పూర్తిచేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో యల్.ఎలీషా, గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు మణికంఠ, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### రైతులందరూ రసాయన ఎరువుల వినియోగం తగ్గించుకొని

# ప్రకృతి వ్యవసాయం వైపు మరలాలి

**జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు , డి ఏ ఓ మురళి**





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :-**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల శ్రేయస్సు కొరకు వ్యవసాయ శాఖ లో భాగమైన ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, రైతుల శ్రేయస్సు కొరకు ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని నరసరావుపేట శాసనసభ్యులు అరవింద్ బాబు అన్నారు. బుధవారం పల్నాడు జిల్లా నరసరావుపేట లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ యంత్ర పరికరాలు రాయితీపై పంపిణీ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు మురళి, ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి కె.అమల కుమారి హాజరు కావడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ సందర్శించడం జరిగింది. తరువాత ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక 9 సూత్రాల గురించి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి వివరించడం జరిగింది. 1. భూమిని 365 రోజులు పచ్చని పంటలతో కప్పి ఉంచాలి. దీనివలన భూమికి నిరంతరం కర్బనం చేకూరుతుంది, అంతేకాకుండా భూమిలో సూక్ష్మజీవులు శిలీంద్రాల ఉధృతి పెరుగుతుంది, భూమి సారవంతమవుతుంది. 2. భూమిపై పంటల వైవిధ్యం పెంచాలి(15నుండి 20రకాలు) వ్యవసాయ క్షేత్రంలో పంటల వైవిధ్యం తీసుకురావాలి అంటే రక్షక పంటలు ఆకర్షణ పంటలు జీవవైవిధ్య పంటలు వేయడం ద్వారా ప్రధాన పంటకు చీడపీడల ఉధృతి తగ్గుతుంది 3. పంట వ్యర్థాలను భూమిలో కలపాలి కప్పి ఉంచాలి ఈ విధానం ద్వారా భూమికి సూర్యరశ్మి నుండి రక్షణ లభిస్తుంది భూమికి కొంతమేర కర్బన పదార్థం చేకూరుతుంది. 4. భూమిని దున్నకపోవడం ఈ విధానంలో భూమిలో సూక్ష్మజీవుల వృద్ధి జరుగుతుంది. సూర్య తాపం భూమిలోని సూక్ష్మజీవులపై పడకుండా ఉంటుంది. కర్బన శాతం గాలిలో ఆవిరి కాకుండా ఉంటుంది. 5. రైతు సొంత విత్తనం/ దేశీ విత్తనం ఈ విధానంలో రైతు తన సొంత విత్తనాన్ని తానే తయారు చేసుకోవడం వలన రైతుకి ఖర్చు తగ్గుతుంది చీడ పీడల నుండి తట్టుకునే శక్తి పంటకు లభిస్తుంది. 6. పశువుల అనుసంధానం. రైతులకు అధనపు ఆదాయం లభిస్తుంది. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ఉపకరణాలు తయారు చేసుకోవడంలో సహాయపడతాయి. 7. జీవ ఉత్ప్రేరకాల వాడకం ఘనజీవామృతం, ద్రవ జీవామృతం ,బీజామృతం, పంచగవ్య ఉపయోగించాలి. 8. చీడపీడల నివారణ కొరకు సహజ సిద్ధమైన కషాయాలు తయారు చేసుకుని ఉపయోగించాలి. 9. ఎట్టి పరిస్థితుల్లో రసాయన ఎరువులు రసాయన పురుగు మందులు కలుపు మందులు ఉపయోగించకూడదు. ఈ సార్వత్రిక సూత్రాలను ప్రతి రైతు ఆచరించాలని చెప్పడం జరిగింది. దీనివలన పర్యావరణానికి ,భూమికి,నీటికి ఎటువంటి హాని జరగదని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధికారులు రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిని సన్మానించిన జడ్పీ చైర్మన్

**గుంటూరు జిల్లా పరిషత్, మేజర్ న్యూస్:**

గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన మహిళ జన్ సున్వాయ్ సమావేశంలో మహిళ జాతీయ కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్ ను శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా నెమలిపించాలతో తయారు చేయించిన బొకేలు అందజేసిన ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా అనంతరం సమావేశంలో పాల్గొని మహిళల సాధక బాధలు చైర్ పర్సన్ క్రిస్టినా తెలుసుకున్నారు. మహిళల సమస్యలు విం టే తన మనసు కలచివేసిందని చైర్ పర్సన్ పేర్కొన్నారు వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ పాల్గొన్నారు.




## చిన్నారుల ఉజ్వల భవిష్యత్‌కు అంగన్‌వాడీ కేంద్రాలే



వినుకొండ మేజర్ న్యూస్:- చిన్నారుల ఉజ్వల భవిష్యత్‌కు అంగన్‌వాడీ కేంద్రాలే పునాదులని అంగన్వాడి సూపర్వైజర్ ఎం నాగరాజుకుమారి అన్నారు. మండలంలోని నరగాయపాలెం సెక్టర్ నందు గల చీకటిగల పాలెం అంగన్వాడి సెంటర్ నందు బుధవారం ఘనంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ ఎం నాగరాజ కుమారి హాజరై మాట్లాడుతూ ఐదేండ్లలోపు పిల్లలను రోజూ అంగన్‌వాడీ కేంద్రాలకుపంపించాలని తల్లిదండ్రులను కోరారు.

అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు విద్యాబుద్ధులు నేర్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యు డబ్ల్యు కరిమున్, ఏ డబ్ల్యు హెచ్, ఎస్.కె సైదా తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కాన్వాయ్ ఢీకొని వృద్ధుడు మృతి పై కేసు

## - ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి





**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:**

ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటనకు వెళ్తుండగా నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధి ఏటుకూరు జాతీయ రహదారి బైపాస్ వద్ద ఆయన ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెంగలాయప్పాలెం గ్రామంకు చెందిన సింగయ్య అనే వృద్ధున్ని ఢీకొంది. సంఘటనలో అతను మృతి చెందాడు. ఈ విషయానికి సంబంధించి బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కాన్వాయ్ వెళ్తున్నప్పుడు జనంలో నుండి పూలు చల్లడానికి వెంగళాయపాలేనికి చెందిన చీలి.సింగయ్య అనే వ్యక్తి కింద పడిపోయాడు. కాన్వాయ్ కి 50 మీటర్ల ముందు వెళ్తున్న టాటా సఫారీ (AP 26 CE 0001) అనే వాహనం ఆ వ్యక్తి భుజంపై నుండి వెళ్లగా అతను తీవ్రంగా గాయపడటం జరిగింది. ఢీ కొట్టిన వాహనం ఆపకుండా వెళ్లిపోగా అక్కడ ఉన్న జనం అతన్ని డివైడర్ మీద పక్కనపెట్టి పట్టించుకోలేదనీ తెలిసింది. సమాచారం అందిన వెంటనే హైవే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఏ ఎస్ ఐ రాజశేఖర్ మరియు డ్రైవర్ గాయపడిన వ్యక్తిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అతను చనిపోవడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. సత్తెనపల్లి పర్యటనకు వెళ్లేందుకు కాన్వాయ్ తో పాటు మూడు వాహనాలకు మాత్రమే అనుమ తులు ఇవ్వడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా సుమారు 30 నుండి 35 వాహనాలు కూడా కాన్వాయ్ లో రావడం జరిగింది. కాన్వాయ్ వెళు న్నప్పుడు ఈ వ్యక్తి చనిపోవడం అనేది దురదృష్టకరం. దీనికి సంబంధించి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం ఎస్పీ దగ్గర ఉన్న సమాచారం మేరకు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ గుంటూరు రేంజ్ ఐజీ తెలిపారు.

## టీబీర్ ఐకాన్ 2025 అవార్డ్ అందుకున్న పచ్చిపులుసు సూర్యనారాయణ




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

గుంటూరు పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, ప్రముఖ ఆధ్యాత్మిక గీత రచయిత "సాహితీప్రియ" పచ్చిపులుసు సూర్యనారాయణ ప్రతి సంవత్సరం హైదరాబాద్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఎన్నుకునే టీబీర్ ఐకాన్ 2025 అవార్డ్స్ ను హైదరాబాదులో టిబిఆర్ ఫౌండర్, ప్రెసిడెంట్ అండ్ చైర్మెన్ డాక్టర్ చింతపట్ల చేతుల మీదుగా అందుకున్నారు.దాదాపు 1790 రోజులనుండి రోజుకొక పాట చొప్పున 1790 పాటలకు పైగా మధ్యప్రదేశ్ లోని శ్రీ ఉజ్జయనీ మహా కాళేశ్వ రునికి భస్మాభిషేకం అనంతరం చేసిన అలంకారములకు తదాత్మ్యతను చెంది వ్రాస్తూ వస్తున్నారు.. ఇలా 1795 పైగా పాటలను 1795 రోజులుగా ప్రతి రోజు ఒక ఆధ్యాత్మిక గీతం రచించడం అరుదైన రికార్డ్ గా భావించి ఈనెల 14వ తేదీన హైదరాబాద్ బొగ్గులకుంట లోని తెలంగాణ సారస్వత పరిషత్ వేదిక పై ఈ అవార్డును నిర్వాహకులు అందించారు. ఈ అవార్డు రావడం ఆనందంగా ఉందని దీనిని ఆ పరమేశ్వరుని ప్రసాదం స్వీకరిస్తున్నానని సాహితీప్రియ పచ్చిపులుసు సూర్య నారాయణ వినమ్రతతో తెలిపారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్టు హంసాంజలి చారిటబుల్ ట్రస్ట్ నాట్య గురు ఆర్.హంస వేణి, డైరెక్టర్ కమిషనర్ ఆఫ్ పోలీస్, పోలీస్ ట్రైనింగ్ కళాశాల పి. మధుకర్ స్వామి, ఇండియన్ ఫిలిం డైరెక్టర్ అండ్ స్క్రీన్ రైటర్ రేలంగి నరసింహారావు, అడిషనల్ డీసీపీ హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ రాందాస్ తేజవత్, సూపరిండెంట్ ఆఫ్ సి ఎస్ సి కోర్టు హైదరాబాద్ అంజనీ కుమార్ పీవీపీ, ద్రోణాచార్య అవార్డ్స్, టీవీఆర్ జూరీ నెంబర్ అండ్ ఐకాన్ అవార్డు కమిటీ మెంబర్ డాక్టర్ సంగిశెట్టి, చీఫ్ కో-ఆర్డినేటర్ కల్చర్ విభాగం మధుసూదన రావు, చీఫ్ కో-ఆర్డినేటర్ కర్ణాటక ఢిల్లీ క్రైమ్ నేషనల్ న్యూస్ పేపర్ సౌత్ ఇండియా హెడ్ పరిమళ సముద్రాల, చీఫ్ కో-ఆర్డినేటర్ టీచర్ రైటర్ అండ్ ప్రొపరేటర్ అక్షరం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగయ్య కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:**

గుంటూరు జిల్లా ఏటుకూరు సమీపంలో హైవేపై జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ లోని వాహనం ఢీకొని మృతి చెందిన చీలి సింగయ్య కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు.

ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆదేశాల మేరకు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు, రాష్ట్ర రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు లు మృతుని కుటుంబ సభ్యులను గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో పరామర్శించారు.

వైకాపా అభిమాని అయిన సింగయ్య కు తీవ్ర గాయాలు అయినాయి. అతన్ని రోడ్డు పక్కన వదిలేసి మాజీ సీఎం జగన్ కాన్వాయ్ తో సత్తెనపల్లి వెళ్లారు. కాన్వాయ్ లో ఉన్న నాయకులు వెంటనే స్పందించి ఉంటే సింగయ్య బతికి ఉండేవాడని టిడిపి నాయకులు అగ్రహం వ్యక్తం చేశారు.

ఫలితంగా సింగయ్య కుటుంబ సభ్యులు అనాధలుగా మారినట్లు చెప్పారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొర్రు లీలా కృష్ణ, ప్రతిపాడు నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి కల్లూరి అవినాష్ మరియు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



# దుగ్గిరాలలో మానవహారం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల జండా చెట్టు వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో పాలస్తీనా పై బాంబుదాడులను వ్యతిరేకిస్తూ బుధవారం నిరసనగా మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఇజ్రాయిల్ అమెరికా అండతో గాజా పాలస్తీనా పై బాంబు దాడులు చేసి పిల్లలను చంపుతున్నారని విమర్శించారు. అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రజల ప్రాణాలను తీస్తున్నారని అన్నారు. యుద్ధం వల్ల ఉపయోగం లేదని, చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించు కోవాలని చెబుతున్నప్పటికీ, పెడచెవిని పెట్టి దాడులు చేస్తున్నారన్నారు . యుద్ధం వలన పర్యావరణం లోపించి ప్రకృతి వైపరీత్యాలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రపంచ శాంతితో ఉంటేనే ప్రజలు సుఖంగా ఉంటారని అన్నారు. ప్రపంచంలో జరిగే ప్రతి యుద్ధానికి అమెరికా సామ్రాజ్యవాదులు అండ ఉంటుందని, వెంటనే బాంబు దాడులను నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి. జెట్టి బాలరాజు, జి. శ్రీనివాస రావు, ఎం, నాగమల్లేశ్వరరావు, ఎం. నరసింహారావు, ఎస్ కే కరీముల్లా ,భాషా, శివ, నాగేశ్వరరావు, సాంబశివరావు, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది



**ఈపూరు, మేజర్ న్యూస్:**

రైతులు సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ రామారావు అన్నారు. మండలంలోని కొచ్చర్ల, ఉప్పరపాలెం గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ రామారావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడటం, లాభసాటి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం, తదితర అంశాలను వివరించారు. అలాగే సీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ స్కీమ్ కౌలు రైతుల కార్డుల గురించి పంట నమోదు గూర్చి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి సునీత కే కిషోర్ కుమార్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్ & జె.సి.లో "ఇన్నొవేటివ్ ప్రొడక్ట్ డిజైన్" పై వర్క్‌షాప్

**గుంటూరు, మేజర్ న్యూస్:**

విద్యార్థులకు నూతన ఆవిష్కరణల వైపు ప్రోత్సహించడానికి అధ్యాపక బృందం ఆధునిక టెక్నాలజీ ఆధారిత ల్యాబ్ బేస్డ్ టీచింగ్‌ను మెరుగుపరుచుకోవడం తప్పనిసరి అని ఇందిరా గాంధీ ఢిల్లీ టెక్నికల్ యూనివర్సిటీ ఫర్ ఉమెన్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి, ప్రొఫెసర్ ఎస్. రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలోని ఫౌండేషన్ ఆద్వర్యంలో "ఇన్నొవేటివ్ ప్రోడక్ట్ డిజైన్" అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎంబెడెడ్ సీ ప్రోగ్రామింగ్, మైక్రో కంట్రోలర్ ఆధారిత ల్యాబ్ బోధనకు వినూత్న పద్ధతులు, ఏఐ, ఐఓటీ సిస్టమ్ డిజైన్, మరియు ప్రొటోటైప్స్‌ను స్టార్టప్‌లుగా మార్చే మార్గాలను అధ్యాపక బృందానికి ప్రాక్టికల్ సెషన్ల రూపంలో వివరించారు. అధ్యాపక బృందం నిత్యం మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటేనే విద్యార్థులకు మెరుగైన సాంకేతిక బోధనా విధానం సులభతరమవుతుందని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో,



సాంకేతికత పురోగతే ప్రధాన అంశం అని అందుకు అనుగుణంగా విద్యార్థుల వినూత్న ఆలోచనలకు కొత్త రూపం దాల్చేందుకు అధ్యాపక బృందం వారికి సహకరించేందుకు సిద్ధంగా వుండాలని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్,డి డైరెక్టర్ డా, కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, ప్రధాన పరిశోధకులు డా. ఎం.వి.పి. చంద్ర శేఖర రావు, ఇన్క్యుబేషన్ మేనేజర్ డా. కె. శోభ, డా.ఆర్.హఫీజ్ బాషా, డా.సజ్జా రాధికా తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడులో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి..

## రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు..

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :-**

రైతులు, వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, కేరళ తరహాలో గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రెట్టింపు ఆదాయం వచ్చేలా చేసి రైతులకు భరోసా ఇవ్వాలని రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో మంగళవారం ఆత్మహత్యలు చేసుకుని మృతి చెందిన ముగ్గురు కౌలు రైతులవి ఆత్మహత్యలు కాదని ప్రభుత్వ హత్యలన్నారు. రైతుల ఆత్మహత్యల పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు రూ 10 లక్షల ఆర్థిక సాయం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రాష్ట్రంలో కేరళ తరహా రుణ విమోచన, మద్దతు ధరల చట్టం చేసి రైతులకు రెట్టింపు ఆదాయం దక్కేలా చూడాలని సంక్షోభంలో ఉన్న కౌలు రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తీవ్ర సంక్షోభంలో ఉన్న 30 లక్షల మంది కౌలు రైతు కుటుంబాలు ఓటు హక్కు కలిగి ప్రభుత్వాలను శాసించే స్థితిలో ఉన్నారన్నారు. అప్పులు చేసి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. పంటలు సాగు చేసిన రైతుల పరిస్థితి దారుణంగా ఉంటే మిర్చి, పొగాకు ఇతర వాణిజ్య పంటలు సాగు చేసిన రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ ల కోసమేనన్నారు. కౌలు రైతులకు భూయజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న సంస్థలు వృద్ధి చెందక రైతుల పరిస్థితి పూర్తిగా దిగజారిందని రైతాంగ ఉద్యమ సమయంలో ప్రధాని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని




దేశాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రతి రైతుకు రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పి అధికారం లోకి వచ్చి ఏడాది సంబరాలు చేసుకున్నారే కానీ రైతులను పట్టించుకోలేదన్నారు.

వ్యవసాయ రంగం పరిరక్షణకు రైతు సంక్షేమానికి రైతు సంఘాలు చేపట్టే పోరాటాలను రైతులు బలోపేతం చేయాలని పోరా టాల ద్వారా హక్కులు సాధించాలని పిలుపునిచ్చారు.

### గ్రామాల అభివృద్ధికి అందరం కలిసి పని చేద్దాం : ఎంపీడీవో విష్ణు చిరంజీవి

### - నూతన ఎండిఓ ను సన్మానించిన తోటి ఉద్యోగస్తులు

**మాచవరం, మేజర్ న్యూస్**

గ్రామాల అభివృద్ధికి అధికారులు అందరం కలిసికట్టుగా పని చేద్దామని ఎంపీడీవో విష్ణు చిరంజీవి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎంపీడీవో గా విష్ణు చిరంజీవిబాధ్యతలు చేపట్టారు. విష్ణు చిరంజీవి రేణిగుంట ఎంపీడీవోగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన విష్ణు చిరంజీవిని ఈవోపీఆర్డి వెంగల్ రావు సూపర్నెంట్ ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్ రత్తయ్య పిఆర్ఏఈ నాగేశ్వరరావు జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్ ఉపాధి హామీ ఎపిఓ కోటిరెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



వైద్యులు డాక్టర్ ప్రసాద్ డాక్టర్ అన్వేష్ కార్యాలయం సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు ఇన్చార్జి ఎంపీడీవోగా ఈఓపిఆర్డి వెంగళరావు బాధ్యత వహించారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద నిరసన చేస్తున్న సిపిఎం నాయకులు..




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :-**

నాదెండ్ల మండలం రామపురం కాలనీ, తూబాడు గ్రామాలలో కౌలు రైతులు నస్యం ఆదినారాయణ, చిరుబోయిన గోపాలరావు, ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామంలో బండి కొండయ్య ల ఆత్మహత్యలు కచ్చితంగా ప్రభుత్వ హత్యలేనని సిపిఎం 1వ, 2వ పట్టణ కార్యదర్శిలు షేక్. సిలార్ మసూద్, సయ్యద్ రబ్బాని అన్నారు. ఈ మేరకు బుధవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం వినుకొండ రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయం ఎదుట రైతుల ఆత్మహత్యలను నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లాడుతూ రైతు ప్రభుత్వాలని చెబుతూనే రైతులకు లబ్ధి చేకూర్చడంలో ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందుతున్నాయన్నారు. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో వ్యవసాయానికి 80 నుండి 85 శాతం రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తూ పంటలను ప్రభుత్వాలే మద్దతు ధర కొనుగోలు చేసి ఆదుకుంటుంటే దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ విధానాలతో వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు బలవన్మరణానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని 5 శాతం కూడా రాయితీలు ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. సిపిఎం మండల కన్వీనర్ డి శివకుమారి మాట్లాడుతూ నాడు తిండిలేక ఆకలి చావులు అయితే నేడు వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చలేక రైతులు ఆత్మగౌరవం కోసం ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి ఎరువులు విత్తనాలలో వ్యవసాయ పరికరాలలో కనీసం 50 శాతం రాయితీలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ప్రస్తుతం సాగుదారులలో అత్యధికంగా కౌలు రైతులే ఉన్నారని కౌలు రైతులకు ఎటువంటి రాయితీలు కానీ రుణాలు గాని లేకపోవడంతో ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారన్నారు. అన్ని రకాల పంటలకు ఉద్యాన పంటలకు కూరగాయలకు ధరలు లేవని దళారీ వ్యవస్థ కుమ్మక్కై రైతులను లూటీ చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమ్ముల నాగేశ్వరరావు, కోండ్రు ఆంజనేయులు, ఖాసిం, సుభాష్ చంద్రబోస్, పెద్దిరాజు, మిరపకాయల రాంబాబు, కుమారి తదితరులు పాల్గొన్నారు..

# నిత్య అన్నదాన పథకానికి దాతల భారీ విరాళం



**పెదకాకాని, మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా, దుగ్గిరాల వాస్తవ్యులు శ్రీమతి బొల్లు శివ సాంబ్రాజ్యం జ్ఞాపకార్థం బొల్లు వెంకటేశ్వర ప్రసాద్, వారి కుమారుడు బొల్లు నాగ వెంకట్ గార్లు బుధవారం ఉదయం దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు రూ.1,00,000/-లు విరాళం అందజేశారు. గుంటూరు జిల్లా, పాత గుంటూరు వాస్తవ్యులు ఆవుల గాలిరెడ్డిగారి జ్ఞాపకార్థం ఆవుల శివ కుమార్ బుధవారం ఉదయం దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు రూ. 51,500/- లు విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఉప కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు. దాతలకు ప్రత్యేక దర్శనం,వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు.

# మహిళల భద్రత రక్షణ హక్కుల పరిరక్షణకు జాతీయ కమిషన్ దోహదం

## జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందారు వెల్లడి

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**

మహిళల భద్రత రక్షణ హక్కుల పరిరక్షణతో పాటు దాడులకు గురైన బాధిత మహిళలకు న్యాయం అందించే దిశగా జాతీయ కమిషన్ కృషి చేస్తుందని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్ తెలిపారు గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన మహిళ జన్ సున్వాయ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు రాష్ట్రంలో గత సంవత్సరంలో కమిషన్కు అందిన ఫిర్యాదులలో లోక్ అదాలత్ తరహా మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమం ద్వారా 2024-25 సంవత్సరానికి సంబంధించి 60 ఫిర్యాదులను, విచారణ చేయటం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్, విచారణ అధికారులు, నోడల్ అధికారులు, కమిషన్ లాయర్లు ఇతర స్వచ్ఛంద సేవా సంస్థలతో కలసి ఫిర్యాదులపై విచారణ చేసి అవసరమైన రికమండేషన్లు అందించి పరిష్కార దిశగా సూచనలు అందించటం జరుగుతుందన్నారు. కాకినాడ, ఏలూరు, తూర్పు గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాలకు సంబంధించిన ఫిర్యాదులను విచారించటం జరుగుతుందని, కేసులలో 95 శాతం గుంటూరు జిల్లాకు సమీపంలో ఉన్న మూడు జిల్లాలకు చెందినవని, దూరంగా ఉన్న జిల్లాల నుంచి ఫిర్యాదుదారులు రావటానికి వీలు లేకపోతే వారితో వర్చువల్ గా మాట్లాడి విచారణ చేయటం జరుగుతుందన్నారు. కమిషన్ కు వచ్చిన ఫిర్యాదులలో ఎక్కువగా గృహహింస, సైబర్ నేరలు, వరకట్నం మరణాలు, లైంగికదాడులు, హత్యలు, అత్యాచారయత్నాలు, హత్యాయత్నాలు తదితర కేసులు ఉన్నాయన్నారు. అదే విధంగా పోలీసుల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని, విచారణఆలస్యం అవుతుందని, నిందితులను అరెస్ట్ చేయటం లేదని, సరియైన సెక్షన్లు నమోదు చేయటం లేదని ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇటువంటి ఫిర్యాదులను నిబంధనల మేరకు విచారించి కమిషన్ కు ఉన్న జ్యుడిషియల్ అధికారాల మేరకు చర్యలు తీసుకొని పోలీసులకు అవసరమైన ఆదేశాలను జారీ చేయటం జరుగుతుందన్నారు. పాలకులు ఎవరు ఉన్నా మహిళల రక్షణకే జాతీయ మహిళా కమిషన్ పనిచేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలపై దాడులు జరిగితే సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్ లు, ఎస్పీలు, సంక్షేమ శాఖ అధికారులతో వెంటనే మాట్లాడి వారికి సహాయం అందించేలా కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. బాధిత మహిళలు భవిష్యత్తులో స్వయం ప్రతిపత్తితో జీవించేలా స్వధార్ హెూం, ఒన్ స్టాప్ సెంటర్లు ద్వారా వారికి సహాయం అందించటంతో పాటు మానసికంగా ధృడంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇచ్చేలా కమిషన్ అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. భవిష్యత్తులో మహిళా సంక్షేమ ధ్యేయంగా పని చేసేలా వారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయటం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో రాజధానికి భూములు ఇచ్చిన మహిళా రైతుల ఆత్మగౌరవం కించపరిచేలా అనేక సంఘటనలు జరుగుతున్నాయని పలువురు మహిళా రైతులు కమిషన్ కు ఫిర్యాదు చేస్తూ కన్నీరు పెట్టుకున్నారన్నారు. ఇటువంటి సంఘటనలపై రాజీ లేకుండా కమిషన్ తీవ్రంగా స్పందిస్తుందని, దీనిని జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్ దృష్టికి, సంబంధిత మంత్రిత్వ శాఖల దృష్టికి తీసుకువెళ్ళి నిందితులకు సరైన జడ్జిమెంట్ ఇచ్చేలా పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు.రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో అమరావతి మహిళలపై జరిగిన దాడులపై అప్పడే జాతీయ మహిళా కమిషన్ ను ఆ శ్రయించటం జరిగిందని, అప్పుడు కమిషన్ నుంచి వచ్చిన అధికారులు సక్రమంగా విదారణ చేయలేదన్నారు. గతంలో కమిషన్ కు ఇచ్చిన ఫిర్యాదులను తిరిగి రీ ఓపెన్ చేసి న్యాయం జరిగేలాచర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ఇటీవల రాజధాని మహిళల అత్మగౌరవాన్ని కించపరిచేలా జరిగిన సంఘటన పైన జాతీయ మహిళా కమిషన్ ఇప్పటికే సుమోటాగా కేసు నమోదు చేయటం జరిగిందని, మహిళలు భోజనం, ఇల్లు, చదువు లేకపోయిన భరిస్తారని అత్మగౌరవం దెబ్బతినేలా అవమానించటం చాలా పెద్ద తప్పు అని జాతీయ మహిళా కమిషన్ అభిప్రాయపడిందని, దీనిపైన కమిషన్ చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. మద్యం, గంజాయి వంటి మత్తుపదార్థలు వలన మహిళలపై దాడులు జరుగుతున్నాయని, గత సంవత్సర కాలంగా వీటిని అరికట్టేదిశగా చర్యలు తీసుకోవటంతో గత ఐదు సంవత్సరాలతో పోలిస్తే 15 శాతం మహిళలపై దాడులు తగ్గాయన్నారు. మహిళలపై దాడులు అరికట్టేందుకు మహిళా కమిషన్ తో పాటు పోలీసులు, ప్రభుత్వం, సామన్య ప్రజలు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని, దీనిపై ప్రజలకు మహిళా కమిషన్ ద్వారా అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమంలో జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డా. అర్చన మజుందార్ కు రాజధాని ప్రాంత మహిళా రైతులు అమరావతి మహిళలపై చేసిన అవమానకరమైన, అభ్యంతకరమైన వాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు. దీనిపై జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డా. అర్చన మజుందార్ స్పందిస్తూ అమరావతి మహిళా రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా పరిషత్ కు విచ్చేసిన జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డా. అర్చన మజుందా కు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ జ్యోతిబసు, రాష్ట్ర మహిళా, మిషన్ శక్తి అసిస్టెంట్ డైరెక్టర్ కే.ఎల్.ఆర్.కుమారి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జ్ఞాన ప్రసూన, సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు చెన్నయ్య రాష్ట్ర మహిళా కమిషన్ లీగల్ కౌన్సిలర్ పూజిత, ఒన్ స్టాప్ సెంటరు లీగల్ కౌన్సిలర్ విజయలక్ష్మీ, న్యాయసేవాధికార సంస్థ తరుపున కట్టా కాళిదాసు, పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# సింగయ్య మృతికి సంతాపం తెలిపిన బలసాని

**గుంటూరు, మేజర్ న్యూస్:**

వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ సత్తెనపల్లి పర్యటన సందర్భంగా ఏటుకూరు బైపాస్ లో అపశృతి జరిగింది. జగన్ కాన్వాయ్ లోని ఒక వాహనం వెంగలాయపాలెం గ్రామానికి చెందిన సింగయ్య అనే వృద్ధుని ఢీకొంది. ప్రమాదంలో అతను చనిపోయాడు.



ఈ సందర్భంగా సింగయ్య మృతదేహానికి వైసిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బలసాని కిరణ్ కుమార్ లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించి, ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపినారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వై.యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున వారికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు నేతలు తెలిపారు.

# బిడ్డలతో సహా రైలు క్రింద వివాహిత ఆత్మహత్య

**తెనాలి, మేజర్ న్యూస్ :**

పిల్లలతో సహా రైలు కింద పడి వివాహిత ఆత్మహత్యాయత్నం చేయగా, తల్లి, కుమార్తె మృతి చెందారు. చివరి క్షణంలో కుమారుడిని పట్టాల నుండి తల్లి నెట్టేయడంతో బ్రతికాడు. విషాదర కర ఘటన వివరాలిలా ఉన్నాయి. బీహార్‌కు చెందిన మహిళ తన భర్త, ఆరేళ్ల కుమారుడు, ఆరు నెలల కుమార్తెతో కోయంబత్తూలో ఉంటోంది. అక్కడి నుండి కుమార్తె, కుమారుడితో బీహార్‌కు రైలులో బయలుదేరింది. రైలు బుధవారం విజయవాడ- చెన్నై రైలు మార్గంలో ఆరెమండ గేటు వద్దకు రాగా సిగ్నల్ వేయడంతో రైలును డ్రైవర్ నిలిపాడు. పిల్లలతో రైలు నుండి దిగిన ఆమె, ల్లితో సహా అదే రైలు కింద పడి ఆత్మహత్య చేసుకునేందుకు పట్టాలపై పడుకుంది. అక్కడి గేట్ మేన్, రైల్వే పనులు చేస్తున్న సిబ్బంది, ఆర్‌పీఎఫ్ అధికారులు వారిని పక్కకు లాగి రక్షించి కారణం అడుగగా, తాను బీహార్‌కు చెందిన మహిళనని, తన భర్త మద్యానికి బానిసై వేధింపులకు గురి చేస్తుండడంతో పుట్టింటికి వెళ్లిపోతున్నానని వారికి తెలిపింది. పిల్లలను పోషించే స్తోమత లేక చనిపోదామని నిర్ణయించుకున్నట్టు చెప్పింది. తాగేందుకు నీరు అందించి పట్టాలకు కొద్ది దూరంలో వారిని కూర్చోపె ట్టారు. కొది సేపటికి ఎవరి పనుల్లో వారు ఉండగా మరో రైలు రావడంతో ఒక్కసారిగా పిల్లలతో కలసి పట్టాలపైకి వెళ్లింది. చివరి క్షణంలో కుమారుడిని పక్కకు నెట్టేయడంతో తల్లి, కుమార్తె అక్కడికక్కడే మృతి చెందారు. ఆరేళ్ల బాలుడు ఆర్‌పీఎఫ్ పోలీసుల సంరక్షణలో ఉన్నాడు. తెనాలి జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓబీసీ మహిళల సబ్ - కోటా ఎంతో ముందే తేల్చాలి

### కేసన శంకరరావు డిమాండ్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** మహిళలకు చట్టసభలలో రిజర్వేషన్‌లిస్తూ, పార్లమెంటు చేసిన చట్టాన్ని వెంటనే సవరించి, మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళకు ఎంత సబ్–కోటా ఇస్తారో, కేంద్ర ప్రభుత్వం ముందే తేల్చాలంటూ,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు డిమాండ్ చేశారు.2023 లో 128 వ రాజ్యాంగ సవరణ చేసి,33 శాతం చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చేలా కేంద్రం చట్టం చేయడం సంతోషదాయకమే నన్నారు. కానీ భారతీయ కుల సమాజంలో ఎస్సీ,ఎస్టీ మహిళల వలెనే,ఓబీసీ మహిళలు కూడా ఆదిపత్యకుల పెత్తందారి వర్గాల మహిళలతో ఏమాత్రం చట్ట సభల ఎన్నికలలో పోటీ పడలేరన్నారు. ఇప్పుడున్న మహిళా రిజర్వేషన్ చట్టాన్ని యధాతథంగా అమలు జరిపితే, ఆధిపత్య వర్గాల మహిళలతోనే పార్లమెంటు నూరు శాతం నిండిపోతుందన్నారు. అన్ని రంగాలలో అన్ని విధాల వెనుకబడి ఉన్న అణగారిన వర్గాలకు చెందిన ఓబీసీ మహిళలకు,మహిళా రిజర్వేషన్లలో సబ్ కోటాను దేశవ్యాప్తంగా ఓబీసీ సంఘాలు అందుకే కోరుతున్నాయన్నారు.2027 డిసెంబర్ చివరికల్లా జనగణనతో పాటు సమగ్ర కుల గణన కూడా పూర్తవుతున్నందున, ఆపై దేశవ్యాప్తంగా పార్లమెంటు, వివిధ రాష్ట్రాల శాసనసభల నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి కాగానే,2029 ఎన్నికలలో మహిళా రిజర్వేషన్లు అమలయ్యే లోపే,చట్టసభలలో మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని సవరించి, ఓబీసీ మహిళకు సబ్–కోటా ఏర్పాటు చేయాలని శంకరరావు పునరుద్ఘాటించారు.

## వాహనదారులకు ఫాస్టాగ్ వార్షిక పాస్ తెచ్చిన కేంద్రం

### వాహనదారులకు ఎంతో ప్రయోజనం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జాతీయ రహదారులపై ప్రయాణం విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను తీసుకొచ్చింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజైన ఆగస్టు 15 నుంచి ఈ యాన్యువల్ పాస్ అందుబాటులోకి రానుంది. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ బుధవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. యాక్టివేట్ చేసిన పాస్‌లు ఏడాదిపాటు లేదా 200 ట్రిప్పులు (ఏది ముందైతే అది) చెల్లుబాటు అవుతుందని పేర్కొన్నారు. కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్- కమర్షియల్ వాహనాలకు ఇది వర్తిస్తుందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై ఇది పనిచేస్తుందని నితిన్ గడ్కరీ తెలిపారు. దీని యాక్టివేషన్ కోసం త్వరలోనే ఓ లింక్‌ను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. రాజ్‌మార్గ్ యాప్‌తో పాటు ఎన్ హెచ్ ఏ ఐ , ఎం ఓ ఆర్ టి హెచ్ వెబ్‌సైట్లలో ఈ లింక్ అందుబాటులోకి వస్తుందన్నారు. వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ పాస్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. టోల్‌ప్లాజాల వద్ద రద్దీని, వివాదాలు తగ్గించేందుకు ఇది ఉపకరిస్తుందని పేర్కొన్నారు. లక్షలాది మంది ప్రైవేటు వాహనదారులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుందని గడ్కరీ పేర్కొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777


# ఇంకా ఎంతమందిని బలి తీసుకుంటావ్..

## మాజీ సీఎం జగన్‌పై ధ్వజమెత్తిన తెదేపా నేతలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గుంటూరు జిల్లా పర్యటనలో అపశృతి చోటు చేసుకుంది. సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్లలో వైసీపీ కార్యకర్త విగ్రహావిష్కరణకు వెళుతున్న జగన్ కాన్వాయ్ ఢీకొని గుంటూరు శివార్లలోని ఏటుకూరు బైపాస్ వద్ద ఓ వృద్ధుడు మరణించాడు. అయితే సంఘటన జరిగిన తర్వాత మాజీ సీఎం జగన్ కనీస మానవత్వం చూపలేదని, తన కాన్వాయ్‌ని ఆపలేదని ఆరోపిస్తూ టీడీపీ ట్వీట్ చేసింది. "ఇంకా ఎంతమందిని బలితీసుకుంటావ్" అంటూ మాజీ సీఎం జగన్ ను ప్రశ్నించింది టీడీపీ. జగన్ గుంటూరు పర్యటనలో వృద్ధుడు మరణించడాన్ని ప్రస్తావిస్తూ టీడీపీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేసింది. "జగన్ రెడ్డి ప్రచార పిచ్చికి మరోకరు బలయ్యారు. సత్తెనపల్లి వెళ్తూ, ఏటుకూరు బైపాస్ దగ్గర రోడ్డు మీద వెళ్తున్న వ్యక్తిని జగన్ కాన్వాయ్ ఢీ కొట్టింది. కనీస మానవత్వం లేకుండా, గాయపడిన వ్యక్తిని పట్టించుకోకుండా జగన్ వెళ్లిపోయారు" అంటూ టీడీపీ తన ట్వీట్ లో ఆరోపించింది. అంతేకాకుండా క్షతగాత్రుడిని పోలీసులు ఆస్పత్రిలో చేర్పించినా, తీవ్ర గాయాల కారణంగా ప్రాణాలు కోల్పోయా డంటూ ఆ ట్వీట్ లో తెలిపింది. ఇంకా ఎంత మందిని బలి తీసుకుంటావ్? అన్న ప్రశ్నతో టీడీపీ తన ట్వీట్ ను వైరల్ చేస్తోంది. సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్ల ఉప సర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు ఏడాది క్రితం ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటుచేయగా, దానిని ఆవిష్కరించేందుకు మాజీ సీఎం జగన్ వెళ్లారు. అయితే జగన్ పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించడంపై వైసీపీ విమర్శిస్తోంది. ఇదే సమయంలో యోగా దినోత్సవానికి ముందు కుట్ర చేయడానికే జగన్ రెంటపాళ్ల పర్యటనకు వస్తున్నారని గుంటూరు టీడీపీ ప్రతి విమర్శలు చేస్తోంది. ఎన్నికల్లో బెట్టింగ్ కాసిన నాగ మల్లేశ్వరరావు ఓడిపోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడని టీడీపీ చెబుతుండగా, పోలీసుల వేధింపులే ఆయన ఆత్మహత్యకు కారణమని వైసీపీ చెబుతోంది. ఈ నేపథ్యంలో జగన్ సత్తెనపల్లి పర్యటన ఉద్రిక్తంగా మారింది.

# మహిళల హక్కుల పరిరక్షణకు చిత్తశుద్ధితో కృషి

- జాతీయ మహిళా కృషి సభ్యురాలు వెల్లడి
- మంగళగిరి కమిషన్ కార్యాలయంలో వివిధ విభాగాల పరిశీలన


**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



మహిళల భద్రత , రక్షణ , హక్కుల పరిరక్షణకై రాష్ట్ర మహిళా కమిషన్లను , సంబంధిత ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ జాతీయ మహిళా కమిషన్ కృషి చేస్తుందని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్ తెలిపారు. మంగళవారం రాత్రి మంగళగిరి చినకాకాని ఎంజీఎం క్యాపిటల్ లోని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయాన్ని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ, సభ్యురాలు బూసి వినితతో కలసి సందర్శించారు. కమిషన్ కార్యాలయంలోని వివిధ విభాగాల పనితీరుని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ శైలజ జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలుకు వివరించారు. అనంతరం స్వధార్ హోమ్‌లలో పునరావాసం పొందుతున్న బాధిత మహిళలతో జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్ సమావేశం అయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందిస్తున్న సంక్షేమ పథకాలు , ఇతర సహాయాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్ విలేకరులతో మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్ కు రాష్ట్రం నుండి వివిధ అంశాలపై మహిళలు అందించిన పిర్యాదులకు సంబంధించి మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమం నిర్వహణ నిమిత్తం కృష్ణ, ఎన్టీఆర్ , గుంటూరు, తిరుపతి జిల్లాలో మూడు రోజుల పర్యటించేందుకు రాష్ట్రానికి రావడం జరిగిం దన్నారు. బుధవారం గుంటూరులో మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమం 60 ఫిర్యాదులు, గురువారం తిరుపతిలో 60 ఫిర్యాదులపై మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమంలో విచారణ చేసి పరిష్కార దిశగా సూచనలు జారీ చేయడం జరుగు తుందన్నారు. జాతీయ మహిళా కమిషన్ తొలి రోజు ఎన్టీఆర్ జిల్లాలోని సిద్దార్థ వైద్య కళాశాల, ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని , అక్కడ మహిళలకు సంబంధించి గైనిక్ వార్డు, ప్రీ నేటల్, పోస్ట్ నేటల్, ఎన్ఐసియు తదితర వార్డులలో చికిత్స మరియు సౌకర్యాలు పరిశీలించామన్నారు. కళాశాల ప్రిన్సిపల్, వైద్య విద్యార్థులు, మహిళా ఫ్యాకల్టీ, మహిళా ఉద్యోగులతో సమావేశం అయ్యి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని, అంతర్గత ఫిర్యాదుల కమిటీ నిర్వహణ, కమిటీకి అందుతున్న ఫిర్యాదులపై సమీక్షించడం జరిగిందన్నారు. అనంతరం విజయవాడ లోని వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించి గృహ హింస, లైంగిక వేధింపులు, ఇతర దాడులకు గురైన బాధితులకు ప్రభుత్వం తరపున అందుతున్న సహాయం, న్యాయ సహాయం, వైద్య సహాయం తదితర వివరాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. లైంగిక, గృహ హింస, ఇతర దాడులకు గురి అయినపుడు పోలీసులు బాధితులకు రక్షణ కల్పించడంతో పాటు నిందితులపై ఛార్జీ షీట్ దాఖలు చేయడం, కఠిన శిక్షలు అమలు జరిగేలా, చట్ట ప్రకారం అవసరమైన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసేలా పోలీస్ శాఖ చర్యలు తీసుకునే విధంగా మహిళా కమిషన్ ప్రభుత్వానికి సూచనలు అందిస్తుందన్నారు. బాధిత మహిళల భద్రతకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని పూర్తిస్థాయిలో భరోసా కల్పిస్తూ జాతీయ మహిళా కమిషన్, రాష్ట్ర మహిళా కమిషన్ 24 గంటలు మహిళలకు అందుబాటులో వుంటుందన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చనా మజుందర్ సమాధానం మహిళల హుందాతనానికి భంగం కలిగేలా వాఖ్యానించటం చాలా పెద్ద నేరమని, ఇటీవల రాష్ట్రంలో మహిళలను కించపరిచేలా టీవీ చర్చా కార్యక్రమాల్లో వ్యాఖ్యానించడంపై జాతీయ మహిళా కమిషన్ ఇప్పటికే సుమోటాగా కేసు నమోదు చేయడం జరిగిందని, దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రెటరీ (ఇన్‌చార్జి) అనురాధ, రాష్ట్ర మహిళా శిశి సంక్షేమ శాఖ కార్యాలయ ఈడి ప్రవీణ్, ఏడి కుమారి, లీగల్ కౌన్సిలర్లు, సెక్షన్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.


ప్రథమ వర్ధంతి

"ప్రభువు నందు మృతులు ధన్యులు" - ప్రకటన 14:13



అమృతతుల్యమైన మీ ఆదరణ, ఆప్యాయత, అనురాగాలతో ఎప్పటికీ చెరగని జ్ఞాపకాలను మాకు మిగిల్చి మా నుండి దూరమైనారు.
మీ మధుర స్మృతులను తలంచుకుంటూ...
మీ ఆత్మశాంతికై ప్రభువును ప్రార్థిస్తున్నాము.

భార్య : గండ్రాల ఆగ్నేసు
కుమారుడు : గండ్రాల పాల్ కోడలు : జి.సరళ
మనుమరాళ్ళు : గండ్రాల అపూర్వ (M.S.) USA
గండ్రాల రిషిక
బంధువులు, మిత్రులు (కోటికలపూడి, కృష్ణా జిల్లా)

కీ॥శే॥ గండ్రాల వందనం గారు
గుంటూరు
జననం : 9-5-1944 మరణం : 19-6-2024

పరమాయకుంట, అరుంధతి నగర్, గుంటూరు. సెల్ : 9177855331